మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

25శాతం రాయితీ మార్చి 31లోగా

## క్రమబద్ధీకరణ రుసుము చెల్లించాలి

- ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి వెల్లడి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఎల్.అర్.ఎస్.కు దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31లోగా క్రమబద్ధీకరణ రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమార్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, ఎస్.పి.లతో ఎల్.అర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులు, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్.అర్.ఎస్.దరఖాస్తులు పెండింగ్ క్షేత్ర స్థాయి వెరిఫికేషన్, క్రమ బద్ధీకరణ రుసుం చెల్లింపు కు అవగాహన కలిగించేందుకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లాలో మార్చి 15 నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సి.ఎస్. వి.సి అనంతరం నగర, మున్సిపల్ కమిషనర్‌లు, పంచాయతీ అధికారితో ఎల్.అర్.ఎస్.దరఖాస్తుల పై సమీక్షించారు. ఎల్.అర్.ఎస్.మేళాలు నిర్వహించాలని , ఎల్.అర్.ఎస్. పై పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించి అవగాహన కలిగించాలని అన్నారు. స్వచ్ఛ ఆటోల ద్వారా ఆడియో రికార్డు ద్వారా ఎల్.అర్.ఎస్.క్రమబద్ధీకరణ రుసుం మార్చి 31 లోగా చెల్లించేలా అవగాహన కలిగించాలని అన్నారు.ఈ వి.సిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలపై కలెక్టర్ సమీక్ష

- ముమ్మరంగా కొనసాగుతున్న పనులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం జేపీ బేస్ క్యాంప్ ఆఫీస్‌లో సహాయక బృందాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్పీ, ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్, జీవన్ పాటిల్, ఎన్‌డిఆర్ఎఫ్ అధికారి సుఖేందు, టిఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ ఆలీ, ఆర్మీ అధికారులు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, కల్నల్ అమిత్‌కుమార్ గుప్తా, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి బలరాం, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులతో టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వైద్య సిబ్బంది ఆక్సిజన్ అందుబాటులో ఉంచారు. సహాయ చర్యలను మరింత వేగవంతం చేసేందుకు ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంలో 12 బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని వాటిలో ఆర్మీ, నేవి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఫైర్ సర్వీసెస్, నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైడ్రా, సౌత్ సెంట్రల్ రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు వివరించారు. ప్రమాద ప్రదేశంలో కొనసాగుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసేలా సహాయక బృందాలను నిరంతరం పనిచేసేలా పక్కా ప్రణాళికతో సహాయక చర్యలకు కావాల్సిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ ప్రమాద ప్రదేశంలోని నీటిని పంపుల ద్వారా బయటికి తరలిస్తూ, ప్లాస్మా గ్యాస్ కట్టర్ల ద్వారా శిథిలాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు వివరించారు. సహాయక చర్యలు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచుకుంటూ వీలైనంత త్వరగా కన్వేయర్ బెల్ట్‌ను ఉపయోగంలోకి తీసుకురానున్నట్లు, బురదను తీసి వేసేందుకు కావలసిన ఎస్కావేటర్లను సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రత్యేక కెమేరాలు, సెన్సార్ల ద్వారా లోపలి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.



సహాయక చర్యలపై సమీక్ష నిర్వహిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

## క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

### మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** భవిష్యత్తులో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలని మహ బూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసుల మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమము జిల్లా పోలీసు కవాతు మైదానంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పోలీస్ అధికారి డి. జానకి ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం, చట్టం, శాంతి పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తారని సిబ్బంది సేవలను ప్రశంసించారు. విధుల్లో ఏఆర్ పోలీసులు రాత్రి పగలు తేడా లేకుండా విధులు నిర్వహించిన తీరును గుర్తుచేసి, వారి నిబద్ధతకు అభినందనలు తెలిపారు. కుటుంబాలను వదిలి, ప్రజల భద్రత కోసం మీరు చేసిన కృషి ఎనలేనిది.శాంతి భద్రతల పరిరక్షణలో మీ పాత్ర కీలకం అని ప్రజలకు భద్రత కల్పించడం కోసం మీరు చేస్తున్న సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది అని అన్నారు. శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచుకోవడానికి నిత్యం వ్యాయామం, యోగా, మెడిటేషన్ చేయాలని, మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు కుటుంబ సభ్యులతో సమయం గడపాలని అప్పుడే ఎలాంటి ఒత్తిడిలోనైనా ధైర్యంగా, క్రమశిక్షణతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు.అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీసురేష్ కుమార్,ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, రవి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎవరినీ వదిలిపెట్టం

- సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా..
- పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం
- అందరి చిట్టా రాసుకుంటాం
- ఎస్ఎల్‌బిసి సహాయక చర్యలను వదిలేసి కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌కు మంత్రులు వెళ్లడం సిగ్గుచేటు
- కార్మికుల ప్రాణాలంటే కాంగ్రెస్‌కు లెక్క లేదా?
- బీసీ రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- కుల సర్వే నివేదికను బహిర్గతం చేయాలి
- నాగర్‌కర్నూల్ జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధించే వారు ఎంత పెద్ద నాయకులైనా, అధికారులైనా వదిలిపెట్టేదే లేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా ఖచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం. పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం. మాకూ టైమ్ వస్తుంది... అప్పుడు అందరి సంగతి చెప్తాం" అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. తెలంగాణ జాగృతి అధ్వర్యంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి శనివారం నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత సింగోటంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారని, చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. శ్రీధర్‌రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తునుముమ్మరం చేయడం లేదని,కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు. మా మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై మంత్రి జూపల్లి దాడి చేయించారు. ఇదేమి రాజ్యం? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారు ? బీఆర్ఎస్ పార్టీని చూస్తేనే కాంగ్రెస్ నాయకులకు భయం పుడుతోంది" అని వ్యాఖ్యానించారు.కొల్లాపూర్ నియోజక వర్గానికి జూపల్లి కృష్ణారావు టూరిస్ట్ మంత్రిగా వ్యవహరిస్తున్నారని, ఎప్పుడో ఒకసారి మాత్రమే ఆయన నియోజకవర్గానికి వస్తున్నారని విమర్శించారు. సన్న వడ్లకు బోనస్ అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం బోగస్ చేసిందని, రైతు భరోసా, రుణమాఫీ గ్రామాల్లో సగం మందికి కూడారాలేదని ఎండగట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్‌దని, పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ హాయంలో 60 శాతానికి పైగా పూర్తయ్యాయని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నార్లాపూర్ వద్ద పంప్ హౌజ్ ను కూడా ప్రారంభించిందని, ఇప్పుడున్న ప్రభుత్వం నిజంగా నీళ్లు ఇవ్వాలనుకుంటే 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి వ్యవస్థ సిద్ధంగా ఉందని తెలిపారు.గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎండగట్టారు. కొడంగల్ నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల పాలమూరు రంగారెడ్డి కంపోనెంట్స్ తీసివేయడం వల్ల 4.5 లక్షల ఎకరాలకు నష్టం జరుగుతుందని, ఈ ప్రాజెక్టుకు బీమా నుంచి కాకుండా జూరాల నుంచి నీటిని తీసుకుంటే మంచిదని ఇంజనీర్లు చెబుతున్నారని, ప్రభుత్వం ఈ సూచనను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. కేసీఆర్ ఉన్నప్పుడు సక్రమంగా, సకాలంలో రైతులకు యూరియా లభించేదని, కానీ ఇప్పుడు ఎందుకు రైతులకు యూరియా అందుబాటులో లేదు? అని ప్రశ్నించారు. కేంద్రంతో కొట్లాడి కేసీఆర్ రాష్ట్రానికి ఎంత మేర యూరియా అవసరం అవుతుందో ముందె తెప్పించేవారని, ఇప్పుడు ప్రభుత్వం ఏదీ పట్టనట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.కేసీఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ టన్నెల్‌ను 11.5 కిమీ తవినప్పుడు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని,కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగినట్లు కార్మికులు చెబుతున్నదాన్ని బట్టి అర్థమవుతోందన్నారు. మట్టి, రాళ్లు పడుతున్నాయని కార్మికులు చెబుతున్నా ఏం కాదని చెప్పి పని చేయించారని అన్నారు. 8 మంది ప్రాణాలు ఎస్ఎల్బీసీ సొరంగంలో కొట్టుమిట్టాడుతుంటే ఢిల్లీ నుంచి కాంగ్రెస్ దూత వచ్చారని మంత్రులు సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారని తెలిపారు.ఒక్క మంత్రి కూడా సంఘటనా స్థలం వద్ద లేరంటే ప్రాణాలంటే కాంగ్రెస్ నాయకులకు లెక్కలేనితనమో అర్థమ వుతోందని చెప్పారు. తక్షణమే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు 2500,ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని చేశారు. హాస్టళ్లలో కనీసం సరైన భోజనం పెట్టడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం –మిగతా4లో..

గుండాల కోనేరులో పడిన

## గురుకుల విద్యార్థి మృతదేహం లభ్యం

- దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే
- గుండంలో పడిన విద్యార్థి సొరంగం ద్వారా ఉన్న మరొక గుండంలో ఉన్నట్లు ధ్రువీకరించిన ఎన్డీఆర్ఎఫ్ బృందం
- విద్యార్థి మృతదేహం వెలికితీత కోసం తీవ్రంగా శ్రమించిన పోలీస్ అగ్నిమాపక ఎన్‌డిఆర్ బృందాలు
- 48 గంటల తర్వాత లభించిన మృతదేహం



సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే



మృతదేహాన్ని వెలికి తీస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు

**వెల్దండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కన్న కొడుకు బాగా చదివి ప్రయోజకుడవుతాడని జెపినగర్ గురుకుల పాఠశాలకు పంపిస్తే శివరాత్రి పర్వదినం సెలవు దినం కావడంతో వెల్దండ మండలం గుండాల గ్రామంలో జరుగుతున్న శ్రీఅంబరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు బుధవారం తన స్నేహితులతో ఓమేష్ గుండాల కోనేరులో దిగారు. వచ్చిన స్నేహితులకు ఎవరికి ఈత రాక పోవడం ఓమేష్ కన్న ముందు మరో స్నేహితుడు నీటిలో మునిగిపోతుండగా వెల్దండ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికుడు యాదయ్య ఒకరిని కాపాడగా, ఓమేష్ కూడా నీళ్లలో దిగి కనబడటం లేదని అతని స్నేహితులు చెప్పగా వెతికిన ప్రయోజనం లేకుండా పోయింది. వెంటనే దేవాదాయ శాఖకు సూచించగా పోలీసులకు సమాచారం అందించి వారు వెనువెంటనే వచ్చి సీసీ కెమెరాలలో నమోదైన రికార్డును పరిశీలించగా మునిగిపోయినట్లు గుర్తించి, అక్కడే ఉన్న కొందరు ఎంత వెతికినా లాభం లేకపోవడంతో వెంటనే అగ్నిగుమాపక సిబ్బందిని రప్పించి వారికి దొరకక పోవడంతో మోటార్ల ద్వారా నీటిని పైకి 100 ఫీట్లకు తోడగా లోయ మరింత లోతుగా ఉన్నదని గుర్తించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కేంద్ర ఎన్‌డిఆర్ కేంద్ర బృందాలను గురువారం రప్పించి వారు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను 100 ఫీట్ల అడుగు లోతుకు పంపించి వెతకగా సాయంత్రం అయి చీకటి పడడంతో రెస్క్యూ ఆపరేషన్ విరమించుకొని శుక్రవారం ఉదయమే సహాయక చర్యలు మొదలు పెట్టగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యవేక్షించారు.ప్రధాన గుండం వెనకాలే సొరంగం ఉన్న గుండంలో ఎన్‌డిఆర్ఎఫ్ కమాండర్ కృష్ణ అవతార్ ఆదేశాల మేరకు పృథ్వీ,లవరాజులు ఇద్దరు –మిగతా4లో..

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అయన మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 40 పరీక్షా కేంద్రాల్లో 7,717 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు 40 చీఫ్ సూపరిడెంట్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 4 రూట్ ఆఫీసర్స్,40 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్,14 సెంటర్ కస్టోడియన్స్, 40 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధాన పత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగాజరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పరిశుద్ధ్య పనులను చేపట్టలని ఇందుకు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి, మాల్ ప్రాక్టీసులను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని ఆర్డీఓ కు ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులతో ఆశాలను, ఎ.యన్.యంలను అందుబాటులో ఉంచాలని డీ.ఎమ్.హెచ్.ఓ కు సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు, డి.ఈ.ఓ అబ్దుల్ గని, డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిద్దప్ప, విద్యుత్ శాఖ అధికారి ఈ.ఈ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓ, ఆర్టీసీ, పోలీస్, పోస్ట్ ఆఫీస్ శాఖల సహయ అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి



పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మార్చి 5 నుండి ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 5 నుంచి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు, రాష్ట్రంలో ఎల్.ఆర్.ఎస్ ల పురోగతి పై శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌లతో ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ సహా ఏ ఒక్కరూ మొబాయిల్ ఫోన్ లోపలికి తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని చెప్పారు. పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు బందోబస్తు మధ్య పంపించి పరీక్ష పూర్తి అయిన తర్వాత జవాబు పెపర్లను అంతే జాగ్రత్తగా హైదరాబాద్‌కు పంపించాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య పరంగా కనీసమందులు, ఒక మెడికల్ ఆఫీసర్, ఆశా ఏ ఎన్.యంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఈ సారి 12150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారనీ, ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 6457 మంది ఉండగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసేవారు 5693 మంది ఉన్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికే ఇన్విజిలేటర్లకు శిక్షణ సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి టివి ల ఏర్పాటు, 144 సెక్షన్ అమలు, పరీక్షలు జరుగుచున్నంత సేపు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచటం –మిగతా4లో..

## సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన



బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వనపర్తి జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జడ్పి సిఈఓ యాదయ్య, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుచున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. బహిరంగ సభకు వచ్చే అతి ప్రముఖులు, రాష్ట్ర స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన వసతులు పకడ్బందీగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రెండు కార్లు ఒక బస్సు ఢీకొని ఒకరు మృతి



రెండు కార్లు ఢీకొన్న దృశ్యం



యాక్సిడెంట్ అయిన బస్సు

**పెబ్బేరు, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో కర్నూల్ బైపాస్ బాలాజీ వెంచర్ ముందు రెండు కార్లు ఓవర్ టెక్ చేసుకుంటూ అతివేగంతో ఢీకోవడం వలన డివైడర్ దాటి బస్సును ఢీకొన్నాయి. ఈ కార్లు కర్నూలు నుంచి హైదరాబాద్ సైడ్ పోతున్నాయి. బస్సు ఏపీ 28 టిసి 8934 హైదరాబాద్ నుంచి తిరుపతి ఫిబ్రవరి రెండో తారీఖు పెండ్లి ఉండడం వలన తిరుపతి ప్రయాణిస్తున్న బస్సులో 45 మంది ఉన్నారు. దాంట్లో 30మందికి గాయాలయ్యాయని బస్సులో ఉన్నవాళ్లు తెలియజేశారు. రెండు కార్లు టీఎస్ 34 ఏ 5035, టీఎస్ 07 ఎఫ్ ఆర్ 5610 అతివేగంతో ప్రయాణిస్తున్న రెండు కార్లు ఢీకొని పెబ్బేరు పట్టణానికి చెందిన ముష్టి విష్ణు అక్కడికక్కడే మృతి చెందాడని పెబ్బేర్ ఎస్సై సిహెచ్ హరిప్రసాద్‌రెడ్డి –4లో..

## మూడు నెలలుగా జీతాల్లేవ్

**పాలమూరు విశ్వవిద్యాలయంలో గార్డెనింగ్ సిబ్బంది ఆవేదన**

**మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త;** గత మూడు నెలలుగా తమకు జీతాలు ఇవ్వడం లేదని పాలమూరు విశ్వవిద్యాలయంలో పనిచేసే గార్డెనింగ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయంలో 8మంది ప్రైవేట్ కాంట్రాక్ట్ ఏజెన్సీ కింద 8 మంది గార్డెనింగ్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే తమకు ఇచ్చే అరకొర జీతాలతో కాలం వెళ్లదీయడం ఇబ్బందిగా మారిందని, అందులోనూ మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో తమ కుటుంబం కూడా నడవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



యూనివర్సిటీ వద్ద సిబ్బంది ఆవేదన

8 మంది గార్డెనింగ్ సిబ్బందికి ఒక సూపర్‌వైజర్ కూడా ఉన్నాడు. ఎందుకు జీతాలు సక్రమంగా చెల్లించడం లేదని సూపర్‌వైజర్‌ను వివరణ కోరగా తనకు కూడా జీతం మూడు నెలలుగా రాలేదని తెలిపారు. ఇదే విషయమై కాంట్రాక్టర్ లోకేష్‌ను ఫోన్లో సంప్రదించగా తనకు యూనివర్సిటీ నుంచి 5 నెలలుగా బిల్లులు అందలేదని తెలిపారు. అయినా కూడా రెండు నెలలు తన సొంతంగా డబ్బులు వెచ్చించి సిబ్బందికి జీతాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. అరకొర జీతాలతో కాలం వెళ్ళదీస్తున్న తమ కు వచ్చే జీతాలు కూడా నెలనెల ఇవ్వకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని జీతాలు చెల్లించాలని సిబ్బంది వేడుకుంటున్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి మిత్రుల భరోసా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** గత నెల 6న విధులు నిర్వర్తిస్తూ ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించిన సంగతి తెలిసిందే. వెంకటేష్ కుటుంబానికి అతని బ్యాచ్ మిత్రులు కలిసి రూ.లక్ష ఆర్థికసహాయం అందించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ఎస్పీ డి.జానకి చేతుల మీదుగా వెంకటేష్ భార్య కె.వనితకు రూ. లక్ష అందజేశారు. వెంకటేష్ కుటుంబానికి మద్దతుగా నిలిచిన బ్యాచ్ మిత్రుల స్ఫూర్తిదాయకమైన సహాయాన్ని ఎస్పీ ప్రశంసించారు. ఆయన కుటుంబానికి అవసరమైన అన్ని విధాలుగా సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, కృష్ణయ్య, వెంకటేష్ బ్యాచ్ మిత్రులు రఘు, నరేందర్, లక్ష్మా రెడ్డి ఇతర ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



లక్ష రూపాయలు అందజేస్తున్న ఎస్పీ జానకి

## గురుకుల విద్యార్థులకు తైక్వాండో టెస్టులు

**కొత్తకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కొత్తకోట మండలంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో శుక్రవారం తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్టులు నిర్వహించారు. అందులో స్కూలు విద్యార్థులు మొత్తం 40 మంది పాల్గొని బెల్టులు అందుకున్నారు. ముఖ్య అతిథులుగా ఎస్సై ఆనంద్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, భార్గవి పాల్గొని బెల్ట్ టేస్ట్‌లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు వారి చేతులమీదుగా బెల్టులు అందజేయడం జరిగిందని కోచ్ పరుశురాం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తు కరాటే ఆడపిల్లలకు చాలా అవసరమని అన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు ఇలాంటి కార్యక్ర మాలు చేయాలనీ కరాటే వల్ల వాళ్లకు వల్లే సంరక్షకులుగా ఉంటారని పేర్కొన్నారు. అలాగే క్రీడల్లో కూడా ఆడపిల్లలు రాణించాలని కోరారు. వీరిని పీటీ దివ్య, స్వప్న, సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్, నరేందర్‌సాగర్, శ్రీను, సంతోష్‌కుమార్, నరేష్ నాయుడు, రమేష్ రెడ్డి, మాధవ్, శివ శంకర్, రవి, శివ, యాదగిరి, రాము, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు.



గ్రేడింగ్ టెస్టులో ప్రతిభ చాటిన విద్యార్థులు

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, పుస్తక ప్రదర్శన, ప్రయోగ పరికరాల ప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆపాఠశాల హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని, సైన్స్ ఎంతప్రాముఖ్యతను వివరించారు. సి.వి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, పోకల సతీష్, చంద్రశేఖర్, రాజు, పోల శ్రీధర్, కల్పన, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, లక్ష్మణ్, శ్రీనివాసులు, గోపి, మల్లారెడ్డి, విజయ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

**నవాబుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మమేకమై వారితో కూర్చొని వారి సమస్యలను తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. వేసవి కాలంలో ఎండలు విపరీతంగా ఉంటున్నందున పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్‌ను నీటిలో కలుపుకొని తాగాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పనులను పరిశీలించి మస్టర్‌ను తనిఖీ చేశారు. మస్టర్లలో ఏవైనా అవకతవకలు ఉంటే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఉపాధి కూలిని రూ.272 నుంచి రూ.300లకు పెంచిందని దానిని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

## వ్యవసాయ రంగంలో మొక్కలు, జంతువుల పాత్ర"

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** వృక్ష జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సుస్థిర భవిష్యత్తుకై వ్యవసాయ రంగంలో మొక్కలు, జంతువుల పాత్ర" అనే అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా. జి. సుకన్య మాట్లాడుతూ ప్రకృతిలోని ప్రతి జీవి ప్రాముఖ్యతను తెలుసుకొని వాటిని సరైన పద్ధతిలో వినియోగించడం వలన భావితరాలకు వనరులను అందించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన జి. ప్రత్యూష, వ్యవసాయ అధికారి, సహాయ సంచాలకులు భూసార పరీక్ష కేంద్రం, జడ్చర్ల మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రసాయన ఎరువుల వాడకం వల్ల మానవుని ఆరోగ్యం, పర్యావరణంపై కలిగే దుష్ప్రభావాలను అరికట్టడానికి సేంద్రీయ వ్యవసాయమే పరిష్కార మార్గమన్నారు. విద్యార్థులకు ద్రవ జీవామృతం, ఘనజీవామృతం తయారీ, వానపాముల పెంపకంపై అవగాహన కల్పించారు. జంతు శాస్త్ర విభాగాధిపతి వి. వేణు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి డా. డి.నర్మద వికసిత్ భారత్ సాధనలో నేటి యువత పాత్ర" గురించి వివరించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన జీవ శాస్త్ర సంబంధ రంగవల్లికల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ఆచార్యులు డా. బి. సదాశివయ్య, ఇశ్రత్ సుల్తానా, లత, అధ్యాపకులు రాజేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# వినూత్నం.. సృజనాత్మకం

### ఎన్టీఆర్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే సైన్స్ ఎగ్జిబిషన్ , 40కి పైగా నమూనాల ప్రదర్శ

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త;** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ శుక్రవారం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ విచ్చేసి ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శనలో ఆక్వాపోనిక్స్, గ్రీన్ హౌస్, ఆహారపు గొలుసు మొదలైనవి వివిధ రకాల నమూనాలను విద్యార్థినిలు ప్రదర్శించారు. తరువాత యువజన, క్రీడల అధికారి శ్రీనివాస్ ప్రసంగిస్తూ విద్యార్థినులు ప్రదర్శనలు సృజనాత్మకంగా, వినూత్నంగా ఉన్నాయని విద్యార్థినిలు ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించాలని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు.



నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థినిలు



బహుమతులు పొందిన విద్యార్థినులు

అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్, వృక్షశాస్త్ర విభాగాధిపతి అమీనా ముంతాజ్ జహాన్ ప్రసంగిస్తూ విద్యార్థినులు శాస్త్రీయంగా ఆలోచించి అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. చివరగా వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ నమూనాలను ప్రదర్శించిన విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ ,తృతీయ, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మ అనురాధ, వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డా.కె .సుధీర్, డా. ఐ. శ్రీవాణి, డా.కే .శ్వేతా రాణి, డా.ఎస్.త్రివేణి, వి.సుకీర్తి పాల్గొన్నారు.

## కావేరమ్మపేటను ప్రత్యేక మున్సిపాలిటీగా చేయండి

**జడ్చర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు జడ్చర్ల కావేరమ్మపేటను ప్రత్యేక మున్సిపాలిటీ చేయాలని కోరుతూ కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు జడ్చర్ల కావేరమ్మపేటకి సంబంధించిన 2,8,9,10,11,25,26,27 వార్డుల కౌన్సిలర్లు, జడ్చర్ల వైస్ చైర్మన్ పాలాది సారిక రామ్మోహన్, కౌన్సిలర్లు ఆలూరి శశికిరణ్, బుక్క మహేష్, చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, విజయ్, లత, జ్యోతి సంతకాలు పెట్టి అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కు వినతిపత్రం అందజేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలో శుక్రవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. జడ్చర్ల (కావేరమ్మ పేట)లో ఉన్న వార్డులలో మొత్తం కలిపి దాదాపు 20వేల ఓటర్ల పైచిలుకు ఉన్నారని దాదాపు 50 వేల జనాభా ఉన్నారని అడిషనల్ కలెక్టర్‌కు కౌన్సిలర్లు వివరించారు. పదివేల ఓట్లు లేని గ్రామ పంచాయతీలను కూడా మున్సిపాలిటీగా ఉన్నప్పుడు మా గ్రామపంచాయతీని ప్రత్యేక మున్సిపాలిటీగా ఎందుకు చేయరు. జడ్చర్లలోని తొమ్మిది వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు ఆశించినంత మేరలో లేవని, పనులు మొత్తం బాదేపల్లి వారికే కేటాయించడం జడ్చర్ల వారికి నామ మాత్రంగా కేటాయించడం వల్ల కౌన్సిలర్లు ప్రజలకు ఏమి చెప్పుకోవాలో తెలియట్లేదని వాపోయారు. అలాగే జడ్చర్ల కావేరమ్మ పేట లోని ఇళ్ళకు పేరు మార్పిడీలు, ఇంటినెంబర్లు, బైక్‌నెంబర్లులాంటి పనులు చేయకుండా జడ్చర్లప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలియజేశారు. టియుఎఫ్ఐడిసి, ముడానిధులలో కూడా జడ్చర్లకి అన్యాయం జరిగిందని తెలియజేశారు. జడ్చర్ల కావేరమ్మపేట పాత గ్రామపంచాయతీ పరిధిలో వనరులు పుష్కలంగా ఉన్నాయని కాబట్టి మా ప్రాంతానికి ప్రత్యేక మున్సిపాలిటీ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.




అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించాలి

**గద్వాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ మాసం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు రంజాన్ మాసం ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మార్చి 2 నుంచి ప్రారంభమవుతున్నందున జిల్లాలో ఉన్న ప్రతీ మసీద్, ఈద్గాలలో త్రాగునీరు, శానిటేషన్, నిరంతర విద్యుత్ సరఫరా, వీధి లైట్లు, తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలోని ప్రార్థనా స్థలాల పరిసరాలలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, త్రాగు నీటి సమస్య తలెత్తకుండా నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినం రోజు ప్రార్థనా స్థలాల్లో మెడికల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని డి.యం.హెచ్.ఓ కు ఆదేశించారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. రంజాన్ మాసం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు ,ఆర్డీఓ శ్రీనివాసరావు, గద్వాల్ తహశీల్దార్ మల్లికార్జున్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, డి.యం.హెచ్.ఓ సిద్ధప్ప, విద్యుత్ శాఖ ఈ.ఈ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్లు, ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ మాసం పై అధికారులతో సమీక్ష చేస్తున్న అదనపు కలెక్టర్

## మాంటీస్సోరి ప్లే వే స్కూల్‌లో విజయవంతంగా సైన్స్ ఫెస్ట్, ఫుడ్ ఫెస్ట్

**పెబ్బేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని మాంటీస్సోరి ప్లే వే ఒలింపియాడ్ స్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పాఠశాలలో " ఫుడ్ ఫెస్టివల్", "సైన్స్ కు సంబంధించినటువంటి వివిధ పరికరాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని గుండె యొక్క పని విధానము, కిడ్నీల వ్యవస్థ యొక్క పనితీరు, పర్యావరణం ఎలా వేడెక్కుతుంది, ట్రాఫిక్ సిగ్నల్స్, రక్త పరీక్ష, బిపి చెకప్, శరీరంలో చక్కెర నిల్వల యొక్క స్థాయి వంటి వివిధ అంశాలలో విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల ఆవరణలో వివిధ ఆకృతులను ప్రదర్శించి, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను, చూపరులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాంటీస్సోరి ప్లే వే ఒలింపియాడ్ పాఠశాల డైరెక్టర్ డి రాజేందర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్తిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులు తయారు చేసినటువంటి వివిధ ఆకృతులను చూసి అభినందించడం జరిగింది. పట్టణంలోని మోడల్ స్కూల్ కళాశాల నందు, పెబ్బేరు జిల్లా పరిషత్ హై స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, లిటిల్ కలర్స్ గ్రామర్ స్కూల్, యాపర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు, రంగాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు, వైభవంగా జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మండల విద్యాధికారి జయరాములు, ఆయా స్కూల్లో ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## బట్లదిన్నెలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం

**లబ్ధిదారుల సమక్షంలో ముగ్గు పోసిన గృహ నిర్మాణశాఖ డిఈ**

ఇటిక్యాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : గుడిసెలో మట్టి మిద్దెలో నివసిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఒక జనవరి 26వ తేదీన మండల పరిధిలోని బట్ల దిన్నె గ్రామంలో అధికారులు వారికి ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో 48 మంది అర్హులను గుర్తించగా జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎర్రవల్లి మండల పరిధిలోని బట్లదిన్నె గ్రామంలో హౌసింగ్ శాఖ డీఈ నరేంద్రుడు. ఉమ్మడి 2 మండలాల ఎంపీడీవోలు అబ్దుల్ సయ్యద్ ఖాన్. మహమ్మద్ అజార్ మొహియుద్దీన్. స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శులు నీరేష్ ఆధ్వర్యంలో గ్రామంలో సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కొలతలు పట్టి ముగ్గు పోసి ప్రారంభించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాలలో ఇందులేని నిరుపేదలను గుర్తించి ప్రజాపాలన ద్వారా అర్హులైన వారి నుండి దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించింది. కొత్త ఏడాది డిసెంబర్ లో ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా గ్రామాలలో సర్వే చేపట్టి గుడిసెలు. మట్టి మిద్దెలు. రేకులు. బండలు వంటి వాటిలో నివసిస్తున్న వారికి అలాగే వారికి సొంత స్థలం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మండ్లను మంజూరు చేసి మొదటి పైలెట్ ప్రాజెక్టుగా బట్ల దిన్నె గ్రామాన్ని ఎంపిక చేసి గత జనవరి 26వ తేదీన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం 5 లక్షల రూపాయలు నాలుగు విడతల్లో చెల్లిస్తుండగా మార్చినాటికి బేస్‌మెంట్ పూర్తి చేసిన లబ్ధిదారులకు మొదటి బిల్లు ఒక్క లక్ష రూపాయలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా శుక్రవారం బట్ల దిన్నె గ్రామంలో దాదాపు 10 మంది లబ్ధిదారులకు నిర్మించేందుకు ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు.



ఇంటి నిర్మాణాలకు ముగ్గుపోసిన గృహనిర్మాణశాఖ అధికారులు

## గోవింద నామస్మరణతో మారు మ్రోగిన కురుమతి

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడిగా విరాజిల్లుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురు మూర్తి దేవస్థానానికి భక్తులు తరలివచ్చారు. శుక్రవారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచి కాకుండా పల్లె ప్రాంతాల నుంచి ఉదయం నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కాలినడకన భక్తులు స్వామి వారి కొండకు చేరుకున్నారు. కొండ దిగువ నుంచి స్వామి వారి సన్నిధి వరకు క్యూ లైన్‌లలో బారులు తీరి స్వామివారిని దర్శిం చుకున్నారు. స్వామివారి పాదుకలను తాకి భక్తులు పునీతులయ్యారు. గోవిందా..గోవిందా కురుమూర్తి వాస గోవిందా అంటూ భక్తుల గోవింద నామస్మరణతో కురుమూర్తి కొండ పులకరించింది. భక్తులకు ఇబ్బందులు కలవకుండా దేవస్థానం వారు ఏర్పాట్లను చేపట్టారు. కొందరు భక్తులు కురుమూర్తి గిరిప్రదక్షిణ చేశారు. 10తులాల వెండి బహుకరణ పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి వెంకటేశ్వరుడు తమ ఇష్ట దైవమని కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన సుజాత మహేందర్ రెడ్డి దంపతులు తెలిపారు. స్వామివారికి పది తులాల మిశ్రమ వెండిని దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి లకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు శేఖర్, కమలాకర్, భాస్కరాచారి, భక్తులు ముచ్చింతల విష్ణు తదితరులు ఉన్నారు.



శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



పది తులాల వెండిని అందజేస్తున్న భక్తులు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కొత్తకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం దండుగడ్డ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఎంఈఓ గా ప్రిన్సి, హెడ్ మాస్టర్ గా ప్రశాంతిలు వ్యవహరించారు. ఉత్తమ భోధకులుగా విజేతలుగా 1 వ బహుమతి కుమారి భార్గవి, 2 వ బహుమతి అక్షయ, 3 వ బహుమతి అహల్య,లు ఎంపిక అయ్యారు. వీరికి ఉపాధ్యా యులు బహుమతులను అందజేశారు. పాఠశాల హెడ్ మాస్టర్ నరసమ్మ, సూర చంద్రశేఖర్, జయశ్రీ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవానికి ఎంపీ డీకే అరుణకు ఆహ్వానం

**నవాబుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాకర్లపాడు పర్వతాపురం మైసమ్మ అమ్మవారి వార్షికోత్సవ నిర్వహణ కాకర్లపహాడ్ 03.03.2025 నుండి 04.03 .2025 వరకు 16 నిర్వహించడం జరుగుతుందనీ కాకర్లపాడు ప్రజాప్రతినిధులు బిజెపి నాయకులు వార్షికోత్సవం నిర్వహణ సందర్భంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానపత్రిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వతాపురం మైసమ్మ అమ్మవారి ఆలయ ఈవో నరసింహులు, గ్రామ బిజెపి నాయకులు కమ్మరి శ్రీనివాసులు, పాశం నరేందర్, పాశం నర్సింములు, సోమగాని రాజేష్, పాశం సంపత్ కుమార్, గొర్ల గోపాల్ పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల యుద్ధభేరిని జయప్రదం చేయాలి

**నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది**

**నవాబుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** వచ్చే నెల 2న తలపెట్టిన సిపిఎస్ ఉద్యోగుల యుద్ధభేరిని జయప్రదం చేయాలని నవాబుపేట్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.శ్రావణ్‌కుమార్ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎస్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పాశం గోపాల్ మాట్లాడుతూ 2004 తర్వాత అపాయింట్ అయినటువంటి ఉద్యోగస్తులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నో సిపిఎస్ నో యుపిఎస్ ఓన్లీ ఓపిఎస్ అన్న నినాదంతో ఈనెల 2హైదరాబాద్‌లో తలపెట్టబోయే యుద్ధభేరికి ఉద్యోగస్తులు అందరూ వచ్చి జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కనిశెట్టి శరభ లింగం, శ్రీనివాసులు, మాధవి, శారద, సంతోష, దేవమ్మ, కేజియా, రామేశ్వరి, ఇందిర, భాగ్యలక్ష్మి, రమాదేవి, కవిత, సువార్త, అలివేలు, అసిఫా, బాలేశ్వరి, వసుంధర, రాములమ్మ మొదలగు వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్ గౌడ్**

**కోయిలకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై. విద్యాసాగర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతపురం గ్రామంలో రైతులకు సబ్సిడీ కింద 17 యూనిట్లు స్ప్రింకర్లు మంజూరయ్యాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్ అన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశానుసారం ప్రభుత్వం రైతులకు అందించిన సబ్సిడీ స్ప్రింక్లర్లను వారు పంపిణీ చేశారు. రైతులకు అవసరమైన స్ప్రింక్లర్లు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్టికల్చర్ అధికారి స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, నాయకులు పిట్ల శేఖర్, నారాయణపేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ఎం. రామస్వామి, పరమేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు లక్ష్మయ్య, కేశవులు, రామకృష్ణ, ఆంజనేయులు, తూర్పు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలు

**అడ్డాకుల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం వెల్టూర్ గ్రామంలో లీడర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సైన్స్ పరిశోధకులు నోబెల్ గ్రహీత సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ బోధన పరికరాలతో మేళా నిర్వహించారు. అదే విధంగా విద్యార్థులు సైన్స్‌లో వివిధ అంశాలపై ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ సివి రామన్ 1986లో ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్‌డేగా జరుపుకుంటాము. సివి రామన్ చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకుంటూ 12 ఏటా మెట్రిక్యులేషన్ గోల్డ్ మెడల్ ఫిజిక్స్ పూర్తి చేశాడు అతను ద్రవాలు వాయువులు పారదర్శక ఘన పదార్థాలు కాంతి పరిక్షేపన గురించి ఎక్కువ పరిశోధనాలను చేశాడు నిరంతరం స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి విజ్ఞాన శాస్త్ర కృషి గురించి నేటి తరానికి ఆయన ప్రయోగాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, కరస్పాండెంట్ డి. విష్ణువర్ధన్ సాగర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నాణ్యత ప్రమాణాలను పాటించాలి


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి

**బిజినేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రతి ఆరోగ్య కేంద్రంలో జాతీయ నాణ్యత ప్రమాణాలను పాటించాలి అని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. కె. స్వరాజ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం వసంతాపూర్ పల్లె దవాఖానను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మికంగా సందర్శించారు. పల్లె దవాఖానలోని రోగులకు అందుతున్న సేవలు, పరిశుభ్రత, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో అమలుపరుస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన క్షయ నిర్మూలన దోమకాటులో వ్యాధుల నియంత్రణ, అసంక్రమిక వ్యాధుల నివారణ, టీకీకరణ తదితర కార్యక్రమాల గురించి రికార్డులను, నివేదికలను పరిశీలించారు. వర్చువల్ పద్ధతి ద్వారా జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల అసెస్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, డిపిఓ రేణయ్య, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ సంతోష్ కుమార్, ,ఎం ఎల్.హెచ్‌పిలు, ఎంపిహెచ్ఈఓ రాజేష్, డి పిఎం ఒ వెంకట య్య, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**అమరచింత, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** అమరచింత మండలం సింగపేట గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చిన్నారి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. డీఈఓ గా శివేశ్వర్ గౌడ్, ఎంఈఓగా అర్జున్ లు కార్ లో పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులుగా వరుధిని, ఉపాధ్యాయులుగా అఖిల్, గణేష్, వినోద్, శివ, స్పందన, కె. అవంతిక, జి. అవంతిక, ఝాన్సీ, అవినాష్, హర్షవర్ధన్, అటెండర్ గా వినోద్, పీఈటిగా గణేష్ లు వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు కళావతి, సంధ్య, ఏపీసీ చైర్మన్ శిరీష, ఎం.రాఘవేందర్, కె.నరేష్, సురేందర్ గౌడ్ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** అమావాస్య సందర్భంగా శ్రీ ఘనలింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం నందు శుక్రవారం అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరిగిందని స్వామివారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాల అనంతరం కీర్తిశేషులు గోనెల శంకరమ్మ ,కృష్ణయ్యల జ్ఞాపకార్థం వారి కుమారులు గోనెల శంకర్, గోనెల శ్రీనివాసులు, గోనెల కృష్ణయ్య దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమ్మరి గోపి మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ అమావాస్య ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం 105 వదని ప్రతి అమావాస్యకు వీరభద్ర స్వామి దేవాలయంలో పూజలు చేయడానికి భక్తులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు యువకులు భక్తులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటం వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం పక్కన ఖాళీ స్థలంలో విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని స్థానిక రజక సంఘం అధ్యక్షుడు కుంచారపు రవీందర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సుగుణకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కొరకు గత ప్రభుత్వం హయాంలో అనేక మార్లు ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకు స్థలం కేటాయించడానికి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు కల్పించుకుని తహశీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో 50 గజాల ఖాళీ స్థలాన్ని చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ములుగర శ్రీనివాసులు, తిరుపతయ్య, గణేష్, మాసయ్య, శీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిపల్లిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**దేవరకద్ర, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ;** దేవరకద్ర మండలం లక్ష్మిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ అవార్డు గ్రహీత సి. వి.రామన్ చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం ఎస్.కల్పన అధ్యక్షతన జరిగిన సైన్స్ దినోత్సవ వేడుకల్లో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవాలని కోరారు. హెచ్ఎం ఎస్.కల్పన మాట్లాడుతూ భౌతిక శాస్త్ర వేత్త సి .వి.రామన్ గొప్ప తనం, సైన్స్ ప్రాధాన్యతల పై విద్యార్థులకు వివరించారు. నిజ జీవితంలో రక్తదానం ఆవశ్యకత, సైన్స్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్.కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్ర శేఖర్, విజయలక్ష్మి, నాగేశ్వర్ రెడ్డి, విద్యా వాలంటీర్ యం.వెంకట్రాములు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూత్పూర్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపనలు

- సూక్యతండా,వెల్కిచర్ల,చౌలతండాలలో బీటీ రోడ్లకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే
- పోతులమడుగులో టెన్త్ విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన జీఎంఆర్


సూక్యతండాలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)

**భూత్పూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) శుక్రవారం భూత్పూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.మండలంలోని పోతులమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని సూక్యతండాలో రు.5లక్ష్యల వ్యయంతో నిర్మించే 630మీటర్ల బీటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు.వెల్కిచర్ల,రు.2,20కోట్ల వ్యయంతో చౌలతండా మీదుగా కరివెన వరకు కొత్తగా నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపనలు చేశారు.పోతులమడుగులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే టెన్త్ విద్యార్థినివిద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థుల భవిస్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉచితంగా డిజిటల్ స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.ఈ నెలలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులు స్టడీ మెటీరియల్ సహాయంతో టెన్‌కు టెన్ జీపీఎ తెచ్చుకోవాలని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న స్టడీ మెటీరియల్ చాలా ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి ఉషారాణి,ఎంపీఓ శ్రీదేవితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ సర్పంచి హరియా నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి నర్సింహులు, నాయకులు మొల్గర నర్సింహ్మారెడ్డి,గోవర్ధన్‌గౌడ్‌లతో పాటు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,కొప్పెట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు టివీ రెడ్డి,హస్నాపూర్ కొండన్న,కరుణాకర్‌గౌడ్, రాంరెడ్డి,మాసగౌడ్,మాజీ ఉప సర్పంచి కోట్ల కిష్టయ్య,మాజీ ఎంపిటీసీ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.కరివెనలో మల్లన్న జాతరలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొనడంతో పాటు ఎద్దులబండ్ల ప్రదర్శనలో ఎద్దులబండిని తోలారు.

## బైబిల్ మిషన్ ప్రార్థన మందిర ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే


ప్రార్థన మందిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని సంగాల పార్క్ సమీపంలోని రింగ్ రోడ్డు దగ్గర బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం గుత్తి శాల పాస్టర్ అద్భుత కుమార్ ఆధ్వర్యంలో నిర్మాణమైన బైబిల్ మిషన్ గద్వాల శాఖ ప్రార్థన మందిరం పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే పాస్టర్ అద్భుత కుమార్ కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు. పాస్టర్ అద్భుత కుమార్ మాట్లాడుతూ గద్వాలలో ఎమ్మెల్యే మాకు ఎంతో ఆత్మీయ మిత్రుడన్నారు. గద్వాల లో మొదటగా ఈ ప్రార్థన మందిరం ఏర్పాటు చేసినప్పుడు వారు ఎంతోగానో సహకరించారన్నారు. ఎమ్మెల్యే ఎన్నోసార్లు గుత్తికి రావడం జరిగిందన్నారు. వారి కోసం ప్రార్థన చేయడం జరిగిందన్నారు. గద్వాలలో కూడా గుత్తి ప్రార్థన మందిరం లాగా ఏర్పాటు చేయాలని కోరారు. గద్వాల లో క్రైస్తవ మతం వారికి దేవుని పట్ల భక్తి భావం శ్రద్ధ కల్పించాలన్నారు. ముఖ్యంగా యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి నడవడిక భక్తి వైపు నడిచే లక్ష్యంతో ఏర్పాటు చేయాలని కోరారు. గద్వాలలో నెలలో ప్రతి మొదటి శుక్రవారం ఈ ప్రార్థన మందిరం నిర్వహించే వారని ఎమ్మెల్యే ప్రతివారం గుత్తిశాల లో ప్రార్థన నిర్వహించాలని కోరారని తెలిపారు. భారతదేశంలో స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడం జరిగిందన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాలలో దళితులను అంటరాని వారిగా చూసేవారన్నారు. ఇప్పుడిప్పుడే క్రైస్తవులలో కూడా మార్పు రావడం జరిగిందన్నారు. దేవుని పట్ల భక్తి భావంతో జీవిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో చర్చిల కు వెళ్లి ప్రార్థనలు చేయడం జరుగుతుందన్నారు. గుత్తి నందు అద్భుత కుమార్ చెప్పే వాక్యాలను ఎంతోమందిలో మార్పు రావడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో చర్చిలు ఉండడం వల్ల దరాలవాట్లకు దూరంగా ఉంటూ, భక్తి భావం క్రమశిక్షణతో మంచి నడవడిక అలవార్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి శ్రీను, నాయకులు గద్వాల తిమ్మప్ప, ఉరుకుందు, కురుమన్న, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, రంజాత్, ప్రవీణ్, మహేష్, విజయ్, పూడూరు చిన్నయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటల దిగుబడులపై రైతులకు అవగాహన

**కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి సునీత**


మిరప పంట దిగబడులపై సస్య రక్షణలపై అవగాహన కల్పిస్తున్న కేంద్రీయ సమగ్ర సస్రక్షణ ప్లాంట్ అధికారులు

**ఇటిక్యాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రైతులు ఖరీఫ్, రబి సీజన్‌లో రైతులు పండించే పంటలపై సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించి దిగుమతులు పెంచుకోవాలని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ హైదరాబాద్ కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి సునీత రైతులకు వివరించారు. శుక్రవారం మండల పరిధిలోని సాతర్ల గ్రామంలో రైతు వేదికలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతులకు డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హైదరాబాద్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి సునీత. ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి వెంకట్ రెడ్డి అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ్ శంకర్. జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్. జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి సునీత మాట్లాడుతూ రైతుల కోసం చేపడుతున్న పంటల సాగుపై వివిధ కార్యక్రమాలు పై వివరిస్తూ మిరప పంటలో నల్ల తామర పురుగు నివారణకు పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ పి ఎస్ ఎస్ అనే మొబైల్ యాప్ లో పంటలకు సస్యరక్షణ ఏ విధంగా వాడాలో వివరించారు. అలాగే అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ శంకర్. హో న్నప్ప గౌడ్ లు మాట్లాడుతూ వ్యవసాయంలో పంట మార్పిడి పంటల లో పురుగుల నివారణ విత్తన శుద్ధి ఉపయోగాలు అలాగే పురుగుల మందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తూ క్షేత్ర ప్రదర్శనలో భాగంగా గ్రామంలోని మిరప పంట పొలంలో లింగాకర్షక బుట్టలు ఏర్పాటుచేసి వాటి వాడకాన్ని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులు. డీలర్లు హాజరయ్యారు. ఇదే సందర్భంగా రైతులు వర్షాకాలంలో పంటలు సాగు చేస్తుండగా మే నెలలో మరోసారి పంట దిగుబడులపై సస్యరక్షణలపై రైతులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని అధికారులను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్. మండల ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్, స్థానిక గ్రామ ఏఈఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై, తహసీల్దార్లను కలిసిన నాయకులు

**ఇటిక్యాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోదండపురం పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా మురళి బాధ్య తలు చేపట్టడంతో శుక్రవారం మాజీ ఎంపీపీ భర్త శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గార్లపాడు మాజీ ఎంపీటీసీ మల్లేష్, భాస్కర్ రెడ్డి, బండి శ్రీకాంత్‌లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాక ఇటిక్యాల మండలానికి తాహసిల్దారుగా భద్రప్ప ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, సర్వేశ్ నాయుడు, నారాయణ, పెద్ద మద్దిలేటి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ క్లీనింగ్ మిషన్‌ను అందించిన వై.యం.ఆర్

**వెల్దండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** వెల్దండ గ్రామపంచాయతీకి వై.యం.ఆర్ క్రషర్ మిషన్ ఆధ్వర్యంలో రోడ్ క్లీనింగ్ మిషన్‌ను శుక్రవారం అందించారు. అట్టి మిషను వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరిలు కొబ్బరికాయ కొట్టి మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన రోడ్డుతో పాటు కాలనీలలోని అంతర్గత రోడ్లు శుభ్రపరచడానికి ఈ మిషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు క్లీనింగ్ మిషన్ అందించడంతో వై.యం.ఆర్ క్రషర్ మిషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతిరెడ్డి, శ్రీను ముదిరాజ్, పురుషోత్తంచారి, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులున్నారు.

## కోడి పందేల స్థావరంపై దాడులు

**లింగాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కోడి పందేల స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలోని దర్గా సమీపంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న పక్క సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఆవుసలికుంట గ్రామానికి చెందిన శ్రీశైలం,కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన అబ్బయ్య ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రెండు కోడి పుంజులు, రూ.1000 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు


విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలు

**కృష్ణ,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ముడుమల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఏర్పాటుచేసిన ప్రదర్శన వస్తువులను, వివిధ ప్రయోగాలను, రాకెట్ తయారీ విధానాన్ని స్వయంగా విద్యార్థులే తయారుచేసి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సైన్స్ పై క్విజ్ నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు.ఈకార్యక్రమంలో ఎంఈఓ నిజాముద్దీన్, వై జనార్ధన్ రెడ్డి, కుర్మయ్య, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.


సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న దృశ్యం

**కోయిలకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిలకొండలో గల జెడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎంఈఓ వెంకటాజి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు సమాజంలోని మూఢనమ్మకాలపై నృత్యాలు, పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల హెచ్ఎం వెంకటాజి తెలిపారు .20 ప్రయోగశాల ప్రదర్శనలను ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి మోలాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, పిట్ల శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘనపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** బాలుర ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కాళిదాసు మాట్లాడుతూ మానవులు సమాజంలో ఇంతటి అభివృద్ధి చెందడానికి సైన్స్ కారణమన్నారు. శుక్రవారం జాతీయసైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో ఘనంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నీటి పొదుపుతో పాటు, పర్యావరణం పరిరక్షణ వ్యవసాయానికి సంబంధించిన ప్రదర్శనలు ఏర్పాటుచేశారు.విద్యార్థి సైన్స్ పే దృష్టి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశా లకు చెందిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సైన్స్ పరికరాలను సందర్శిస్తున్న దృశ్యం

**లింగాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమునాలు అందరిని ఆకట్టుకున్నాయి.జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ మాట్లాడారు. వివిధ అంశాలను వెలుగులోకి తీసుకొచ్చిన శాస్త్రవేత్త సి.వి రామన్ సేవలను వివరించారు. అనంతరం సైన్స్ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, పురుషోత్తం, శంకరయ్య, రామచంద్రయ్య, వసంత్ యాదవ్, శేఖర్, నరసింహులు, రమేష్, సురేష్, రాజా, శివ కుమార్, శ్రావణ్ కుమార్, చిన్నయ్య, శశికళ, చంద్రకళ, కవితారాణి, యాదమ్మ, మహేశ్వరి,షమీం, సుజాత, రహీమ, ఫరహాన తదితరులు పాల్గొన్నారు.


జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం


సైన్స్ ఫెయిర్ ను ప్రారంభిస్తున్న ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

**పెబ్బేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** సర్ సివి రామన్ కనుగొన్నటువంటి రామన్ ఎఫెక్ట్ గాను అతడికి లభించినటువంటి నోబెల్ బహుమతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఫిబ్రవరి 28 న జరిగే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు, ఫుడ్ ఫెస్టివలను పెబ్బేరులోని మాస్టర్ మైండ్స్ హై స్కూల్ ప్రాంగణము నందు వనపర్తి ఆర్డిఓ డి.సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. కార్యక్రమంలో న్యూఢిల్లీలోని లోటస్ టెంపుల్ నమూనా ,బ్రెయిన్ పనితీరు, రోబో పనితీరు, హైడ్రాలిక్ మిషన్ ,డ్రిఫ్ట్ ఇరిగేషన్ ,సౌర మండల నమూనా, భౌతిక, రసాయన, జీవ ,సాంఘిక , గణిత శాస్త్ర ప్రయోగశాలలు, తెలుగు, హిందీ ,ఇంగ్లీష్ క్లబ్బుల నిర్వహణ 100కు పైగా రకరకాల సైన్స్ వర్కింగ్ మోడల్, డెమో మోడల్ ప్రయోగాలను వచ్చినటువంటి విద్యార్థులను, వారి తల్లిదండ్రుల ను, ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించినటువంటి రకరకాల వంటకాల రుచులను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో సరోజినీ హాస్పిటల్ ఎం.డి.ఈ.భరత్ కుమార్ రెడ్డి, ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ లావణ్య, డైరెక్టర్ రంగారెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రపంచానికి దిక్సూచిగా ఉంటూ మానవాళి ప్రగతికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని మండల విద్యాధికారి మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని లాల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సైన్స్ ప్రయోగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ సిద్ధాంతీకరించిన రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. 1930లో సివి రామన్ నోబెల్ బహుమతిని, 1954లో భారతరత్న అవార్డు అందుకున్నారని, సివి రామన్ విద్యార్థి దశలో సైన్స్ పట్ల ఆసక్తితో గొప్ప శాస్త్రవేత్త లుగా ఎదగారన్నారు . జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చిత్రలేఖన, క్విజ్ పోటీలు, సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు.మండల విద్యాధికారి,పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు గంగయ్య, రాజశేఖర్, శివకుమార్ ప్రోత్సాహంతో విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎంఈఓ బహుమతులు అందజేశారు. విద్యార్థులకు సివి రామన్ జీవితం, సైన్స్ యొక్క ఆవశ్యకత ను పాఠశాల ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , ఈశ్వరయ్య,రఘు, శ్రీమతి పద్మజ, సుజాత,జయలక్ష్మి ,అతియా, సావిత్రి , సుమన, సిఆర్‌పి జయసింహ తదితరులు పాల్గొన్నారు.


సైన్స్ ప్రయోగాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు


సైన్స్ ప్రదర్శన తిలకిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** సైన్స్ ప్రయోగాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు దోహద పడుతుందని జిహెచ్ఎం సుగుణ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము సొంతంగా తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులకు వివరించారు సందర్భంగా జిహెచ్ఎం సుగుణ మాట్లాడుతూ ఇటువంటి ప్రయోగాల ద్వారా కొత్త ప్రయోగాలను కనుక్కోవడానికి ఎంతో వీలుంటుందని కొత్త ఆవిష్కరణలు సృష్టిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి, మురళీమోహన్‌రావు, విజయ, లావణ్య, భారతీ, రామేశ్వరమ్మ, లక్ష్మి సుహాసిని అనిత ఎస్.మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రముఖ శాస్త్రవేత్త సి.వి.రామన్ జన్మదినం సందర్భంగా శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని సూచించారు. సమాజంలో వస్తున్న ఆధునిక , సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, మూఢ నమ్మకాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. 1928లో భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. జి.వేణుగోపాల్ ,కపిల్ కుమార్, బి.కి.సింగ్‌లు విద్యార్థిని విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. దేశాభివృద్ధి లో శాస్త్ర విజ్ఞాన పాత్రను వివరిస్తూ విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు.


సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న నవోదయ విద్యార్థులు

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** నేషనల్ సైన్స్ డే సందర్భంగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్‌లోను నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో భాగంగా శ్రీరంగాపూర్ మండల ఎంపీడీవో, తహసిల్దార్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు తయారు చేసినటువంటి వివిధ ప్రదర్శనలను చూడడం జరిగింది. విద్యార్థులు తాము తయారు చేసిన వాటిని గురించి చక్కగా వివరించడం జరిగింది. విద్యార్థుల ప్రదర్శనను చూసి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.


నేషనల్ సైన్స్‌డే నిర్వహిస్తున్న దృశ్యం

